కొనుగోళ్లు వేగవంతం చేయాలి

పెద్దవంగర: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ అన్నారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని చిట్యాల, బావోజీ తండా, చిన్నవంగర, గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తొర్రూరు పీఏసీఎస్ సీఈఓ మురళితో కలిసి ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కోఆర్డినేటర్ యాకుబ్ అలీ, ఏఈఓ మానస, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో కొనుగోళ్లు చేపట్టాలి

మహబూబాబాద్ రూరల్: ధాన్యం కొనుగోళ్లు సకాలంలో జరిపి రైతులకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలని ఐకేపీ ఏపీఎం తిలక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్, పర్వతగిరి గ్రామాల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం తిలక్ మంగళవారం సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

గూడూరు: ఐకేపీ, పీఏసీఎస్‌లు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలి తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అయోధ్యపురం గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు.

రైతులు ధైర్యంగా ఉండాలి

నెల్లికుదురు: చేతికి అందొచ్చిన పంటలపై అకాల వర్షాలు చేస్తున్న కష్ట, నష్టాలపై రైతులు ధైర్యంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ రైతులకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ మాధవి, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీఓ శేశాద్రి, ఏఓ నెలకుర్తి రవీందర్‌రెడ్డి రైతులతో మంగళవారం కలిసి సందర్శించి పరిశీలించారు.



పెద్దవంగర: ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీసీఓ ఖుర్షీద్



గూడూరు: తనిఖీ చేస్తున్న తహసీల్దార్



మహబూబాబాద్ రూరల్: పర్వతగిరిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏపీఎం తిలక్

రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు



డోర్నకల్: వరిధాన్యాన్ని పరిశీలిస్తున్న నెహ్రూనాయక్



తొర్రూరు రూరల్: అమ్మాపురంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

డోర్నకల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ అన్నారు. మండలంలోని గొల్లచర్ల గ్రామంలో మంగళవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాలూనాయక్, దేవ్‌సింగ్, బానోత్ శ్రీను, హరిలాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

తొర్రూరు రూరల్: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని అమ్మాపురంలో తడిసిన ధాన్యాన్ని మంగళవారం బీజేపీ నాయకులు సందర్శించారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మండల సభ వాయిదా

డోర్నకల్: వివిధ శాఖల అధికారులు హాజరుకాలేదంటూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. మధ్యాహ్నం నిర్ణీత సమయంలో సమావేశం ప్రారంభం కాగా ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు పొడిశెట్టి కమల, ఎంపీడీఓ అపర్ణతో పాటు కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సర్వసభ్య సమావేశం వాయిదా పడిన అనంతరం ఎంపీపీ చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ బాలునాయక్, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి తహసీల్దారు స్వాతిబిందుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాలకు సమాచారం అందించడం లేదని, సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం లేదంటూ ఆగ్రహ వ్యక్తం చేశారు. పెరుమాళ్ల సంకీసలో చర్చి స్థలంకు సంబంధించి వైస్ ఎంపీపీ తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తరచూ ఏకవచనంతో సంబోధించడంపై తహసీల్దార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యాలయం నుంచి వెళ్లిపోయారు.

డిజిటల్ పద్ధతిపై అవగాహన

మహబూబాబాద్: ప్రస్తుత కాలంలో ఆర్థిక లావాదేవీలు డిజిటల్ పద్ధతిలో జరుగుతున్నాయని దానిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలింగ్ జిల్లా కౌన్సిలర్ ఎస్.రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో డిజిటల్ పద్ధతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ విజయరావు, సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య, కార్యదర్శి సోమయ్య, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా మధు



మహబూబాబాద్ అర్బన్: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా పట్ల మధును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి మంగళవారం తెలిపారు. తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి మధు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.

బీఎస్పీ సోషల్‌మీడియా ఇన్‌చార్జ్‌గా సాయికుమార్

బయ్యారం: బీఎస్పీ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జ్‌గా బయ్యారానికి చెందిన బచ్చలి సాయికుమార్‌ను నియమిస్తూ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు బాధావత్ ప్రతాప్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సౌండ్ బాక్స్ బహూకరణ

మహబూబాబాద్ అర్బన్: టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ నిర్వహించే వివిధ కార్యక్రమాలకు, సమావేశాలకు సౌండ్ బాక్స్‌ను టీపీటీఎఫ్ సీనియర్ కార్యకర్త మహబూబాబాద్ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్ మంగళవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కవిత, జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం



డోర్నకల్: పారిశుద్ధ్య కార్మికులకు అదనంగా వెయ్యి రూపాయలు పెంచడంపై హర్షిస్తూ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

బొడ్రాయి పూజలు

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లిలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఉపనిషత్ పారాయణం, వేదపారాయణం, గణపతి పూజ, గ్రామ ఉత్సవం, బలిహరణ పూజలను నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కురవి: మండలంలోని నేరడ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో 2001–02 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం సత్యనారాయణ, ప్రస్తుత హెచ్‌ఎం సాయిలు, పూర్వ విద్యార్థులు రవినాయక్, యాకయ్య, జనార్దన్, నరేష్ పాల్గొన్నారు.

కోర్టు ధిక్కరణ కేసులో వారెంట్



తొర్రూరు: కోర్టు ధిక్కరణ కేసులో ఓ వ్యక్తికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. క్రిమినల్ కేసు నమోదై కోర్టు వాయిదాలకు హాజరుకాని పట్టణానికి చెందిన ఎండీ గౌస్ పాషాను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సతీష్ మాట్లాడుతూ క్రిమినల్ కేసు నమోదై కోర్టు వాయిదాలకు హాజరు కాని వ్యక్తికి తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు నుంచి నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందని, అతడిని జైలుకు తరలించినట్లు తెలిపారు.

పార్టీ గద్దె కూల్చివేతపై ఫిర్యాదు



డోర్నకల్: బీఆర్ఎస్ నేతలు ఎన్ని దౌర్జన్యాలు చేసినా ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీని దూరం చేయలేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండలంలోని గొల్లచర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్దెను కూల్చిన స్థలాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటరత్నంను కలిసి ఘటనపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు పగిడిపాల వెంకటేశ్వర్లు, ఎల్లావుల హరికృష్ణ, రాము, కరుణాకర్‌రెడ్డి, కాసం శేఖర్, డీజే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చలువతోనే 'కంటి వెలుగు'

మరిపెడ రూరల్: పేద ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించి వారి కళ్లలో ఆనందం చూడాలన్న ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ చలువతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. మండలంలోని బాల్నిధర్మారం గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబుతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దార ఆనంద్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ అధ్యక్షుడు సూరయ్య, పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పగడాల అంజయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సత్యావతి, కోఆప్షన్ సభ్యులు లాల్‌మియా, వైద్యురాలు బాధవి, ఉపసర్పంచ్ ఎలమద్ది పవన్ పాల్గొన్నారు.

గార్ల: మండలంలోని చిన్నబంజర గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ బి.ఉషాబాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్, హెచ్‌ఈఓ శ్రీహరి, హెచ్‌ఎస్ రాధాకృష్ణ, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నవీన్

సన్మానం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యదర్శి షంషీర్ ని మార్కెట్ దడవాయి సంఘం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో దడవాయి సంఘం అధ్యక్షులు సరసాని సురేందర్ రెడ్డి, కార్యదర్శి చింతల ఉప్పలయ్య పాల్గొన్నారు.

అమరుల ఆశయాల సాధనకు కృషి

కురవి: అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరి నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బలపాల గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకుడు దివంగత మేల్లచెరువు ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జెండాను ఎగురవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు లోకేష్, వెంకటనారాయణ, సతీష్, వెంకటేశ్వర్లు, నాగేష్, వీరన్న పాల్గొన్నారు.

జేపీఎస్‌ల దీక్షకు నాయకుల మద్దతు



డోర్నకల్: దీక్షకు మద్దతు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు



బయ్యారం: సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

డోర్నకల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్షలకు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు పొడిశెట్టి కమలారామనాథం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బోయని వెంకన్న తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు.

బయ్యారం: ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయలక్ష్మికిషన్‌నాయక్ మద్దతు తెలిపారు.

తొర్రూరు: జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని మంగళవారం డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.



తొర్రూరు: అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న జేపీఎస్‌లు

అనంతరం మానవహారం నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు పరమేష్, ఆరెల్లి దేవయ్య, ఊడ్గుల సుధాకర్, తండాల ఆంజనేయులు, నాగార్జున్, నరేష్, రాజు పాల్గొన్నారు.

అభయహస్తం డబ్బులు చెల్లించాలి



నిరసన తెలుపుతున్న మహిళలు

నెల్లికుదురు: మహిళా సంఘాల మహిళల వద్ద నుంచి అభయహస్తం పేరుతో తీసుకున్న డబ్బులు, స్వావలంబన, శ్రీనిధి పావలా వడ్డీ డబ్బులను మొత్తం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక మండల మయూరి సామాఖ్య కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో మహిళా సంఘాల మహిళలు మంగళవారం ధర్నా చేపట్టి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎల్లయ్య, పుల్లయ్య, చంద్రయ్య, మహిళలు విజయ, ఉదయశ్రీ, ఆశాభి, జమున, పద్మ, రజిత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెద్దవంగర: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో యూత్ మండల అధ్యక్షుడు కాసాని హరీశ్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రాని రామ్మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ యూత్, సోషల్ మీడియా ఆధ్వర్యంలో చేపట్టిన సదస్సుకు వారు తరలివెళ్లారు. వెళ్తున్న వాహనాలకు ఐలయ్య జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోర్డినేటర్ మైలపాక అనిల్, మండల యూత్ నాయకులు నగేష్, ప్రదీప్ పాల్గొన్నారు.



సదస్సుకు వెళ్తున్న నాయకులు

బంధం చెరువును కాపాడండి

డోర్నకల్: ఆక్రమణకు గురై, డంపింగ్ యార్డులా మారిన బంధం చెరువును కాపాడాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పట్టణ అధ్యక్షుడు కూనారపు శంకర్ కోరారు. పట్టణ శివారులోని బంధం చెరువును మంగళవారం మత్స్య పారిశ్రామిక సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. 54ఎకరాలు విస్తీర్ణం కలిగిన బంధం చెరువు ఆక్రమణలతో 30 ఎకరాలకు చేరిందన్నారు. చెరువుకు వరద రాక చేపలు మృతి చెందుతున్నాయన్నారు. అధికారులు స్పందించి సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైన భూమిని చెరువులో కలపాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మారబోయిన రాంభద్రం, గుంటి కొమరెల్లి, ఏరువ ఎల్లయ్య, భూక్యా శంకర్, వాసు, వెంకటేష్, యుగేందర్, రామ్మూర్తి, రెడ్డిబోయిన శంకర్, అరిగెల శ్రీనివాస్, మోసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఫైబర్ బాక్స్‌లు వినియోగించాలి

నెల్లికుదురు: వ్యవసాయ మోటార్లు వినియోగిస్తున్న రైతులందరు ఇనుప బాక్సులు కాకుండా ఫైబర్ బాక్స్‌లను వినియోగించి విద్యుత్ ప్రమాదాలనుంచి బయట పడాలని తొర్రూర్ డీఈ డి.మధుసూదన్ రైతులకు సూచించారు. ఈనెల 1 నుంచి 7వరకు నిర్వహిస్తున్న విద్యుత్ వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్ ప్రమాదాలపై రైతులు, ప్రజా ప్రతినిధులుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ట్రాన్స్‌కో టెక్నికల్ డీఈ సునీతాదేవి, ఏడీఈ పాపిరెడ్డి, ఏఈలు సింధు, భార్గవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్

కొనుగోళ్లు ప్రారంభించాలని వినతి

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లను యధావిధిగా ప్రారంభించాలని, మిర్చి వ్యాపారులు మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినిదుర్గేష్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. మార్కెట్‌లో ధరల సమస్యలపై గత నెల 28నుంచి మిర్చి కొనుగోళ్లను నిలిపివేశారని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు, వ్యాపారులు శ్రీనివాస్‌రెడ్డి, వసంతరావు, ప్రభుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బొడ్రాయి ఏర్పాట్ల పరిశీలన

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో జరగనున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన ఏర్పాట్లను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మంగళవారం పరిశీలించాడు. కార్యక్రమంలో సర్పంచ్ సంద వీరన్న, ఉపసర్పంచ్ చీరిక వేనురెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి పాటుపడాలి

కొత్తగూడ: బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి యువత పాటుపడాలని పార్టీ యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోగిల మహేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేణు, నాయకులు రమేష్, వీరస్వామి, సమ్మయ్య, , నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

టీషర్ట్స్ అందజేత

నర్సింహులపేట: హనుమకొండ జిల్లాలోని మడికొండకు చెందిన బి.వినయ్ మండలంలోని జయపురం గ్రామంలోని క్రీడాకారులకు సమ్మర్ క్యాంపు సందర్భంగా 12 వాలీబాళ్లు, 20 టీషర్ట్స్ బహూకరణ చేసినట్లు క్యాంపు నిర్వాహకుడు వీరారెడ్డి మంగళవారం తెలిపాడు.

ఘనంగా చండీహోమం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన పూజా వేడుకల్లో భాగంగా మంగళవారం చండీహోమం కార్యక్రమాన్ని భక్తులు, అర్చకులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బొబ్బ వెంకటరెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, కొత్త రమణారెడ్డి, చీరిక ఉపేందర్ రెడ్డి, ఎనుగ మహేందర్ రెడ్డి, భక్తులు, దాతల సహకారంతో మారెమ్మ తల్లి గుడి నిర్మాణం జరిపారు.

ఎంపీడీఓకు వినతి

చిన్నగూడూరు: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్లు, సిబ్బంది యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకుంటే మే 5నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు కె. వెంకన్న, కార్యదర్శి పి. అర్జున్ రెడ్డి, సభ్యులు గణేష్, ఉపేంద్రాచారి, గోపి, సావిత్రి, లక్ష్మి, వీరాచారి, నవీన్, శంకర్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కేసముద్రం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయనున్న మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కంచం వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి సలీం, శ్రీనివాస్, రంజిత్, రియాజ్, రషీద్ పాల్గొన్నారు.

రూ.75వేల విరాళం అందజేత

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గల శివాలయం అభివృద్ధి కోసం రావుల విజయ్‌పాల్‌రెడ్డి రూ.75వేల విరాళాన్ని మంగళవారం అందచేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: వేసవికాలంలో ఇంటి వద్ద ఉంటూ బయట తిరగకుండా ప్రతీ రోజు కొద్ది సేపు చదువుకోవాలని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య అన్నారు. మండలంలోని పాటిమీదితండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా వేసవి ట్యూషన్ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రతినిధులు చక్కునాయక్, హెచ్‌ఎం సోమ రవి, ఉమా, రవీందర్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు/గార్ల: మే 7వ తేదీన హైదరాబాద్‌లో జరుగే బీఎస్పీ తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ దార ప్రసాద్, బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ అన్నారు. మంగళవారం సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీను, దాసు, బాలకట్టయ్య, శ్రీనివాసరావు, సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, జీవన్, వాసు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

తొర్రూరు రూరల్: క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని మాటేడు సర్పంచ్ వల్లపు శోభ అన్నారు. మంగళవారం మండలంలోని మాటేడు గ్రామంలో డీవైఎస్‌వై ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణం శిబిరం ప్రారంభమైంది. కార్యక్రమంలో శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పినాకపాణి, క్యాంపు ఇన్‌చార్జ్ బిక్షపతి పాల్గొన్నారు.

పరామర్శ

గార్ల: ఎమ్మెల్యే గన్‌మెన్‌గా పనిచేస్తున్న గార్లవాసి సీతారామ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొంది గార్లకు వచ్చిన ఆయనను మంగళవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రం ప్రారంభం

కురవి: మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో కురవి సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చల్లగుండ్ల గణేష్, డైరెక్టర్ చల్లగుండ్ల సత్తమయ్య, సొసైటీ సుధాకర్, రామునాయక్, పాల్గొన్నారు.

హర్షణీయం

తొర్రూరు: కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం హర్షణీయమని కాంట్రాక్టు ఉద్యోగులు పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్టు ఉద్యోగులు సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు శ్రీనివాస్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, హేమానాయక్, వీరన్న పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యం



దంతాలపల్లి: కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతుల బతుకులు ఆగంగా మారాయి. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగుతున్న వీఓఏల నిరసన

బయ్యారం: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వీఓఏలు మంగళవారం బయ్యారంలో ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న మాట్లాడుతూ.. వీఓఏల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

గార్ల: సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం గార్లలో గ్రామదీపికలు బతుకమ్మ ఆడుతూ ప్రభుత్వంపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, గ్రామదీపికలు శోభారాణి, ఉమ, వినోద, రమ, లక్ష్మి, తదతరులు పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: ఐకేపీ వీఓఏల సమస్యల పరిష్కరించాలని వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 16వ రోజుకు చేరింది. వీఓఏలు కృష్ణవేణి, లలిత, రోజా, అరుణ, శోభ పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

మహబూబాబాద్ రూరల్: ఆటోను ద్విచక్ర వాహనం ఢీకొట్టగా ఒకరికి తీవ్ర గాయాలై మరో ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ రోడ్డులో మంగళవారం చోటు చేసుకుంది. టౌన్ సీఐ వై.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన జాటోత్ వినోద్ వారి బంధువులు గుగులోత్ వాలీ, జాటోత్ స్వర్ణ ముగ్గురు కలిసి జిల్లా కేంద్రంలోని గోపిలాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి బంధువులను చూసేందుకు ఆటోలో వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తున్న క్రమంలో అయ్యప్పస్వామి దేవాలయం నుంచి మహేంద్ర షోరూం వద్దకు చేరుకుంటుండగా నర్సంపేట బైపాస్ రోడ్డులో ఎదురుగా ద్విచక్ర వాహనదారుడు వచ్చి యూటర్న్ తీసుకుంటూ వీరి ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడగా వినోద్ తలకు తీవ్ర గాయమైంది. ఆటోలో ఉన్న వాలీ, స్వర్ణకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన వ్యక్తి తప్పెట్ల వెంకన్నగా గుర్తించి అతడిపై టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా టౌన్ ఎస్సై తేజావత్ రామారావు కేసు నమోదు చేశారు.